క్లుప్తంగా...

28న అష్టలక్ష్మీ సమేత వైభవలక్ష్మీ పూజ

గౌతంనగర్: అధిక శ్రావణమాసం దశమి సందర్భంగా హనుమాన్‌పేట్ కమ్యూనిటీ హాల్‌లో 28వ తేదీన చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో అష్టలక్ష్మీ సమేత వైభవలక్ష్మీ పూజ సామూహికంగా నిర్వహించనున్నట్లు చైతన్య మహిళా మండలి ప్రతినిధి వై.సుధా ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



బోడుప్పల్: బోడుప్పల్ ఇందిరానగర్ కాలనీ చెందిన వినోద్ కూమారుడు సాయిచరణ్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం మేయర్ సామల బుచ్చిరెడ్డి రూ.60 వేల చెక్కును అందజేశారు. కార్పొరేటర్ చీరాల నర్సింహ, కాటేపల్లి రాంచంద్రరెడ్డి, కొత్త చక్రపాణిగౌడ్ తదితరులు ఉన్నారు.

మౌలిక వసతులను కల్పించాలని వినతి



కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్‌లో మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ వినతి పత్రం అందజేశారు. బోడుప్పల్ చెంగిచర్ల ప్రధాన రహదారి నుంచి టెలిఫోన్ కాలనీ మీదుగా హైటెన్షన్ వైర్ల కింద 60 ఫీట్ల రోడ్డు వేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీల్లో మహిళలకు ప్రత్యేక పరీక్షలు



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్

ఉప్పల్: ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా వైద్యాధికారి డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఉప్పల్ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రతి మంగళవారం జిల్లాలో ఉన్న 30 పీహెచ్‌సీల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలపై నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు బస్తీ దవాఖానాల్లో సైతం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొనే సమస్యలతో పాటు యూరినరీ ఇన్‌ఫెక్షన్, థైరాయిడ్, రక్తహీనత, బరువు పెరగడం లాంటి అనేక సమస్యలకు పీహెచ్‌సీలో పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.

భూగర్భ డ్రైనేజీ పనుల్లో వేగం పెంచాలి



భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం ఓల్డ్ విలేజ్‌లో రూ.84 లక్షలతో జరుగుతున్న డ్రైనేజీ పనుల్లో వేగం పెంచాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. మంగళవారం భూగర్భ డ్రైనేజీ పనులను డీజీఎం సతీష్‌తో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల సమస్యకు ప్రస్తుతం పరిష్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో మేకల ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, సాయిబాబా, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్-వరంగల్ రహదారి



వెవ్వే.. ఇది నేషనల్ హైవే!



వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్– నారపల్లి మార్గంలో ఈ మధ్య కాలంలో మీరు వెళ్లారా? అయితే.. ఒక్కసారి వెళ్లి రండి! మీకే తెలుస్తుంది. బండి మీదనో.. బస్సులోనో.. కారు ప్రయాణంలోనో మీరు వెళితే.. ఉయ్యాల జంపాలలూగుతారు. నడ్డి విరిచేలా ఉన్న గోతుల్లో.. గతుకుల్లో.. గుంతల్లో.. ఇసుక మేటల్లో మీ సాహసోపేత జర్నీకి ఎవరైనా హ్యాట్సాఫ్ చెబుతారు!! వానాకాలం రాకముందే ఈ రహదారి ప్రయాణికులకు, వాహన చోదకులకు ప్రత్యక్ష నరకాన్ని చూపించేంది. ఇక ఇటీవల కురుస్తున్న వర్షాలతో.. హవ్వ.. ఇది రోడ్డేనా అని ముక్కున వేలేసుకుని ఆశ్చర్యపోతారు. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ వంతెన నిర్మాణంలో భాగంగా తవ్వి వదిలేసిన రోడ్డుపై అయిదేళ్లుగా ప్రయాణికులు నరకాన్ని చవిచూస్తున్నారు. వానొచ్చిందంటే చాలు ఒక పక్క ట్రాఫిక్‌జామ్. మరో పక్క గుంతలు, కంకర తేలిన సుమారు ఆరు కిలో మీటర్ల వరకు రోడ్డు. నిత్యం వరంగల్ నుంచి వేలాది వాహనాలు రాజధానికి వస్తుంటాయి. ఇక స్థానికుల రాకపోకలు సరేసరి. ఈ పరిస్థితుల్లో వాహన చోదకుల ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కారిడార్ పనులతో సంబంధం లేకుండా ఇరువైపులా నాణ్యమైన బీటీ రోడ్డు వేయాలని సోమవారం సీఎం కేసీఆర్ ఆర్ అండ్‌బీ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి సూచించడం కొంత ఊరట కలిగించే అంశం. పనులు త్వరితగతిన చేపట్టి వాహన చోదకులు, ప్రయాణికుల అవస్థలను తీరిస్తే ఉపశమనం కలిగించినట్లవుతుంది.

– ఉప్పల్





ఊపి ఊపి చంపేస్తోంది



హైదరాబాద్ నగరాన్ని డల్లాస్‌గా మారుస్తానని కేసీఆర్ హామీలు ఇచ్చారు. కానీ ఇదేం దుస్థితో అర్థం కావడం లేదు. బస్సులో కూర్చుంటేనే భయం భయంగా ఉంది. ఊపి ఊపి చంపేస్తోంది. బైక్‌పై వెళ్లే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండొచ్చు. నాయకులు, అధికారులు ఏం చేస్తున్నారో..? అర్థం కావడం లేదు. సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారు. – రవికుమార్, ఉప్పల్

48 నిమిషాల జర్నీ..



రింగ్ రోడ్డు నుంచి నల్ల చెరువు వరకు వచ్చేందుకు దాదాపుగా 48 నిమిషాలు పట్టింది. అత్యవసర పరిస్థితులు ఉంటే అంతే సంగతులు. పెద్ద పెద్ద గుంతలు ఉన్నాయి. ఇలాంటి రోడ్డు పల్లెటూర్లలో కూడా ఉండవు. అంత దారుణంగా ఉంది. ఏళ్లుగా సతమవుతున్నా కనీసం స్పందించిన పాపాన పోలేదు. – నర్సింహ, ఉప్పల్

వరద, బురద, గుంతలు..



ఇలాంటి రోడ్డు ఎక్కడా చూడలేదు. ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదు. ఉప్పల్‌లో ప్రధాన రహదారి సమస్యను పక్కన పెట్టి ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతుంటే చూస్తున్నారు. ప్రభుత్వానికి ప్రజల కష్టాలు కనిపించడం లేదా..? గుంతలు, వరద నీరు, బురదతో నిత్యం నరకం కనిపిస్తోంది.

– బ్రహ్మారెడ్డి, స్వరూప్‌నగర్, ఉప్పల్

సమస్యలను దశలవారీగా పరిష్కరించాం



పాదయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

రామంతాపూర్: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి రాష్ట్రంలో నీటి గోస తీర్చిందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. రామంతాపూర్ డివిజన్ పరిధిలోని డీమార్ట్, శేఖర్‌బస్తీ, ఇందిరానగర్, భరత్‌నగర్, రాజేంద్రనగర్, నేతాజీనగర్ బస్తీల్లో స్థానిక నేతలతో కలిసి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో గతంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించామని, అక్కడక్కడా ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రామంతాపూర్‌లో ప్రతి వర్షాకాలంలో వచ్చే వరదల నివారణకు రూ.వంద కోట్లతో ఎస్‌ఎండీపీ పనులు చేపట్టి శాశ్వతంగా వరదలు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరికె సుధాకర్, మహ్మద్ ముస్తాక్, మంజుల, జక్రియ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాప్రా డీసీ

హబ్సిగూడ: జీహెచ్‌ఎంసీ కాప్రా సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి మంగళవారం హబ్సిగూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సాధ్యమైనంత త్వరలో రోడ్లు వేస్తాం

ఉప్పల్ – వరంగల్ రహదారిని పరిశీలించిన బృందం

ఉప్పల్: భారీ వర్షాలకు ఛిద్రమైన ఉప్పల్–వరంగల్ జాతీయ రహదారిని మంగళవారం ఆర్‌అండ్‌బీ అధికారులు, గాయిత్రి కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు, ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల బృందం మంగళవారం పరిశీలించింది. ఉప్పల్ చౌరస్తా నుంచి నారాపల్లి వరకు రోడ్డును దాదాపు ఏడు కిలో మీటర్లమేర పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే రోడ్లకు మర్మతులు చేయనున్నట్లు ఆర్‌అండ్‌బీ ఈఈ ధర్మారెడ్డి తెలిపారు. సాధ్యమైనంత త్వరలో రోడ్లను వేస్తామని తెలిపారు. రాచకొండ ట్రాఫిక్ డీసీపీ అవినాష్ మహంతి, మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్, ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు.



ఉప్పల్-వరంగల్ రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

మాన్‌సూన్ టీమ్స్ సంఖ్య పెంచాలి



గ్రేటర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్‌సూన్ టీమ్స్ సంఖ్యను పెంచాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ మాన్‌సూన్ టీమ్స్ తగినన్ని లేవని, ప్రస్తుతం ఉన్న వారికి కూడా కనీస వసతులు లేవన్నారు. నిర్మాణ సమయంలో టౌన్ ప్లానింగ్ విభాగం పర్యవేక్షణ లేకపోవడంతో నాలాలు కుంచించుకొని పోయాయని, దీని వలన వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

గౌతంనగర్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని మేడ్చల్-మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. కాలనీ నేస్తం -కాంగ్రెస్ హస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జ్యోతినగర్ తదితర ప్రాంతాల్లో బీ-బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై కాలనీల్లో పర్యటిస్తూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలతోపాటు అన్ని వర్గాల సంక్షేమానికి మంచి పరిపాలన అందిస్తామని కాలనీ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



జ్యోతినగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

ఈవీఎం మెషిన్‌పై అవగాహన



బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ నగర కార్యాలయంలో నూతన ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషన్ (ఈవీఎం) ద్వారా ఓటు ఎలా వినియోగించుకోవాలి అనే దానిపై మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేడిపల్లి డిప్యూటీ తహసీల్దార్ రాధిక, జూనియర్ అసిస్టెంట్ వనిత, మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు చీరాల నరసింహ, మేనేజర్ మంజులత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువులను సుందరీకరిస్తాం..



వినాయక్‌నగర్‌లో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం చెరువు తూము పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న చెరువుల సుందరీకరణతోపాటు చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డీఈ పవన్, డీఈ మహేష్, ఏఈ సృజన, ఇరిగేషన్ అధికారులతో పాటు కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు ఉపేందర్‌రెడ్డి, పరుశురాంరెడ్డి, ఎస్సార్ ప్రసాద్, సతీష్‌కుమార్, గుండా నిరంజన్, గోకుల్‌కుమార్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణాపురం చెరువు తూము పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ప్రాజెక్ట్ డీఈ పవన్, డీఈలు లౌక్య, మహేష్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శివానగర్‌లో బాక్స్ డ్రైన్, సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ, అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

బండ చెరువును అభివృద్ధి చేస్తాం

మౌలాలి: ఆర్టీసీ కాలనీలోని బండ చెరువును మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. చెరువును కబ్జా చేస్తే సహించేది లేదని, కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పీవీఎన్ కాలనీలో రూ.22 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు.

పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలి



అమెరికన్ శాస్త్రవేత్తలతో సంభాషిస్తున్న విద్యార్థులు

రామంతాపూర్: జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ నుంచి విద్యార్థులు పర్యావరణం గురించి మంగళవారం అమెరికాలోని పర్యావరణ శాస్త్రవేత్తలతో పర్యావరణం గురించి చర్చించారు. పర్యావరణ సమతుల్యత కాపాడటంలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అమెరికా పర్యావరణ వేత్తలు సూచించారని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ నిర్మాణ్, ఎపిక్స్ స్వచ్ఛంద సంస్థలు పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లో ప్రతిరోజూ విద్యార్థులందరికీ కంప్యూటర్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చిలుకానగర్‌లో దశలవారీగా మౌలిక సదుపాయాలు

ఉప్పల్: దశలవారీగా చిలుకానగర్ డివిజన్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో నీటి పైప్‌లైన్ పనులు, సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. మల్లికార్జుననగర్ పరిధిలో నీటికి అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాలనీవాసులు తెలపడంతో కృష్ణ ఫేజ్-2 పైప్‌లైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేయిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో నీటి పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

కాప్రాలో కుప్పకూలిన చెట్టు

కాప్రా: సైనిక్‌పురి హెచ్‌ఎంటీ కాలనీ వద్ద చెట్ల కొమ్మలు పెద్ద ఎత్తున విరిగి పడ్డాయి. రోడ్డుకు అడ్డంగా పడటంతో ఆ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఘటనా స్థలానికి వెళ్లి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన సిబ్బంది చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ స్వర్ణరాజ్ సూచించారు.



సైనిక్‌పురి హెచ్‌ఎంటీ కాలనీ వద్ద రోడ్డుపై విరిగిపడిన చెట్ల కొమ్మలు

మిలట్రీ మద్యం విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు



ఉప్పల్: మిలట్రీ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హకీంపేట ప్రాంతానికి చెందిన రంగప్ప సాయికుమార్(27), ఆల్వాల్ మారుతీనగర్ ప్రాంతానికి చెందిన రంగప్ప ఓంప్రకాశ్(64)లు ఇద్దరు కలిసి కొంతకాలంగా మిలట్రీ మద్యాన్ని సేకరించి అవసరమైన వారికి విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఉప్పల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఈసీఐఎల్ నుంచి వస్తున్న కారులో తప్పించుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. 15 బాటిళ్ల బ్లాక్ డాగ్, 9 సిగ్నేచర్ బాటిల్స్, కారును స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం

మల్లాపూర్: నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా నాచారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని టీఎఫ్ ప్రెసిడెంట్ సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాచారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో పాటు ఎన్‌ఐఏ వెబ్‌సైట్, ఫిటనెస్ సెంటర్‌ను ఐఏఎస్, టీఎస్ఐఐసీ ఎండీ ఈవీ, నర్సింహారెడ్డి వర్చువల్ ఆన్ లైన్‌లో ప్రారంభించారు. 2023 యంగ్ అచీవర్స్ అవార్డుకు రెడ్డీస్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డికి జోనల్ మేనేజర్ మాధవి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. మా కంపెనీ యువతరానికి చేసిన సహకారాలు మమ్మల్ని ఆకట్టుకున్నాయని తెలిపారు. భాస్కర్‌రెడ్డి, ఐలా కమిషనర్ ఉమా మహేశ్వర్‌రావు, నాచారం ఐలా చైర్మన్ మహిపాల్‌రెడ్డి, ఎన్‌ఐఏ అధ్యక్షుడు డికె.జైన్ పాల్గొన్నారు.



యంగ్ అచీవర్స్ అవార్డును అందుకుంటున్న వెంకట్‌రెడ్డి